
అనగనగా...
కథలు

# అనగనగా...



బ్నిం
కథలు

బ్నిం 12.11.448 వారాసిగూడ. సికింద్రాబాదు. 500 061. ఫోన్ 27070169

**Anaganaga.....**

26 Short stories

Writer :

Bnim ©

First Edition : 2006

Copies : 1000

Cover Design :

Kalaprapoorna Dr. Bapu

Pages : 166

Price : Rs. 70/-



For Copies :

Navodaya Publishers,
Karl Marx Road, Vijayawada - 2.

Vishalandhra Publishing House
Sultan Bazar, Bank Street,
Hyderabad -1.

B. Mukund
12-11-448, Warasiguda,
Secunderabad -61.

D.T.P. & Layout at :

Supraja Graphics,
5-1-300, T.N.G.O's Colony, JANGAON.
Cell: 9849272930

Printed at :

Vipla Computer Services,
Nallakunta, Hyderbad-044.
Ph : 040-27676910

# కృతజ్ఞత

ఈ కథలు పూర్తిగా కల్పితాలు కావు- అప్పుడూ అప్పుడూ తటస్థపడ్డ వ్యక్తుల రేఖారూపాలు- నాణేన్ని ఒక వైపు నుంచి చూసి, రెండో వైపు ఊహించి రాసుకున్న కథలు- వీటిలో కొన్నింటిని టీవీ ఎపిసోడ్స్‌గా విస్తృత పరచి తీశాం- ఇంకొన్ని దృశ్యం చేయటానికి దాచుకున్న సినాప్సిస్- తీసిన వాళ్లకి తీసేవాళ్లకీ ఇరవై ఆరు దండాలు-

నా జ్ఞాపకాలు తవ్వి వెలికితీసి వారానికో కథగా అందించడానికి కారణం ఆంధ్రభూమి వీక్లీ ఎడిటర్ శ్రీమతి ఎ.ఎస్. లక్ష్మిగారి అభిమాన శాసనం- ఆమోద ప్రచురణం-

ఒక్కో వారం కథరాద్దామని కూర్చున్నాక మొదలో, తుదో మొండికేస్తాయి- ఈ కథ కొంచెం ఊరాలి అనుకుని మరో పాయింట్‌కేసి బుర్రని లాక్కెళుతున్నప్పుడు ఆపద్బాంధవుడిలా వచ్చి మిత్రశ్రీ తనికెళ్ల సూరిబాబు కథకో పాయింట్ విసిరేసి నా కథలా రాసుకోనిచ్చాడు- అలా ఇందులో కొన్ని కథలకి పాయింట్లు ఎరువిచ్చినందుకు థాంక్స్ అంటే కోప్పడతారు-

జనగామలో మిత్రుడు హరి ప్రసాద్ తప్పుల్లేకుండా డీటీపీ చేస్తానని సవాల్ చేస్తే... వెరీ గుడ్ ప్రొసీడ్ అన్నాను... చూద్దాం-

ఇంక.... అట్టమీద బొమ్మ వేసే టైముకి శ్రీ బాపు గారు మరీ బిజీగా ఉన్నారు- ఐనా నాపై ఆయనకి ప్రేమ ఎక్కువ కదా- బ్రహ్మాండగా బ్నిమ్మేసి పంపారు- అందుకు మళ్లీ శ్రీ గురుభ్యో నమః!!!

- Bhani



# అనగనగా... కథల వరుస


| | |
|---|---|
| ఓ నాన్న కథ | 1 |
| ఐస్ ఫ్రూట్...! ఐస్ ఫ్రూట్...!! | 7 |
| మూగ మనసులు | 12 |
| సన్నాయి సదానందం | 17 |
| నైజం | 23 |
| అద్దం | 29 |
| జస్ట్... 'మిస్' | 35 |
| అర్చన | 42 |
| సుందరం పెళ్లి | 49 |
| శ్రీకృష్ణ సహన సదనం | 57 |
| సారీ నాన్నా...!! | 64 |
| నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు... | 71 |
| కామాచారి సమాధి | 77 |
| చిలకాకుపచ్చ రంగుచీర | 82 |
| బృందావనం | 87 |
| కళ - కలలు | 93 |
| ఇది తప్పు కాదు కదూ!! | 98 |
| పిత్రార్జితం | 104 |
| పోతురాయి గుడి | 110 |
| బినామీ | 115 |
| బంగారు పంజరం | 120 |
| సింగరాజు బంగళా | 127 |
| బోరింగ్‌లో... కన్నీళ్లు | 133 |
| బంగార్తల్లి | 137 |
| గురుదక్షిణ | 142 |
| రాణి - కాత్యాయిని | 148 |

ఇందులో కథలు
ఏ మీడియాలోనైనా
వినియోగించరాదు.





# ఓ నాన్న కథ

ముకుందరావుకి 18 మైళ్ల దూరంలో వుండే ఓ షుగర్ ఫ్యాక్టరీలో పని! రోజూ రానూ పోనూ 36 మైళ్లు సైకిల్ ప్రయాణం చేస్తున్నందుకు తల్లీ తండ్రీ బాధగా చూస్తున్నా... భార్య జాలి చూపిస్తున్నా ముకుంద రావుకి ఆ ప్రయాణం చేయక తప్పదు!

సొంత ఇల్లు, ఉన్న వూరూ వదిలేసి షుగర్ ఫ్యాక్టరీకి దగ్గరగా మకాం మార్చాలంటే... అతనికొచ్చే జీతానికీ, ఆ జీవితానికీ తూకం సరిపోదు. పక్షవాతం తండ్రీ, చెవుడొచ్చిన తల్లీ, కోటి కలల్తో వచ్చిన పెళ్లాం, మూడేళ్ల బాబిగాడూ అందరికీ సరిపడా ఇల్లు కావాలంటే మూడు గదులైనా వుండాలి. తన జీతం అంతా పోసినా, ఇప్పుడున్న ఇల్లు లాంటి వాటా దొరకదు. పైగా సొంత వూళ్లో గనక అయినవాళ్లూ, తెల్సున్నవాళ్లూ అవసరానికి సాయబడుతున్నారు. మాటసాయం చేస్తున్నారు. వాళ్ల

మీద ఆర్థికంగా ఆధారపడట్లేదు గనక, అందరూ మనవాడే అనుకుంటున్నారు. పిలిస్తే పలుకుతున్నారు!

36 మైళ్ల ప్రయాణం ముకుందరావుకి శ్రమ అనిపించని కారణం కూడా అదే! తను పెంద్రాళే బైల్దేరినా, ఎంత ఆలస్యంగా వచ్చినా వీధిలో అందరూ తన కుటుంబానికి కావాల్సినవాళ్లే అన్న ధైర్యం వుంది! రోజూ పని నుండి రాగానే పెళ్లాం వేణ్ణీళ్లు పెట్టి స్నానం చెయ్యమంటుంది! ఆ తర్వాత బాబిగాడు ముద్దుమాటలు చెప్తూ గోడ పట్టుకుని కాళ్లు తొక్కుతాడు- సగం పైగా అలసట పటాపంచలై పోతుంది. అదీ కాక రాత్రి పడుకోబోయేముందు భార్య జాలిగా, ప్రేమగా కాళ్లు నిమిరితే మర్నాటికి మళ్లీ శక్తి చేకూరుతుంది.

"మీరు బస్సులో వెళ్తే బావుండేది'' అందోరోజు భార్య.

"ఏం... నీకు కాళ్లు పట్టటం కష్టంగా వుందా'' అన్నాడు నవ్వుతూ ముకుందం.

కన్నీళ్లు తిరిగి "ఛ... ఛ... మీరు శ్రమపడుతున్నారనే నా బాధ'' అని ఏదో ఇంకా చెప్పబోయేంతలో అక్కున జేర్చుకుని... "ఈ శ్రమంతా ఎవరి కోసమో కాదు కదా! మన కోసమే కదా'' అంటూ ప్రేమ కురిపించాడు. ఆమె కళ్లల్లో పొంగిన వేణ్ణీళ్లు కన్నీళ్లయ్యాయి.

ముకుందం ఉద్యోగం చెరకు ఫ్యాక్టరీ దగ్గరే అయినా చెరకు ఫేక్టరీ ఉద్యోగి కాదు అతను - పానకం తీసేసిన చెరకు పిప్పి తూకానికి కొనుక్కుని పేపరు మిల్లుకి అమ్ముకునే రద్దీ రామారావు ఇలాకాలో... అతని పని!

చెరకు పిప్పిని కేజీల్లో తూపించడం, లారీల్లో వేయించడం, రవాణా చేయించడం, పేపరు మిల్లుకి అప్పజెప్పి సంతకాలు తీసుకోడం వగైరా



5

వగైరా పనుల్లో, సూపర్‌వైజర్ కమ్... వర్కర్ కమ్... పోర్టర్ కమ్... కమ్... రసం పిండేసిన పిప్పితో వ్యాపారం చేసే రద్దీ రామారావు ఒక జీతానికి ముగ్గురు నలుగురు చేసే పనిని పీల్చి పిండుకోడంలో ఉద్దండుడు.

జీతం - 450 రూపాయలు, రానూ పోనూ 36 మైళ్లు సైకిల్ జర్నీ, ముగ్గురు నలుగురు చేసే పనీ- చెరకు పిప్పి బతుకు!!

ఒక్కోసారి ట్రాఫిక్ మరీ ఎక్కువగా ఉన్నప్పుడో, సైకిల్ పంక్చరయి నప్పుడో అనిపిస్తుంది. పెళ్లాం చెప్పినట్లు బస్సులో వెళ్తే బావుణ్ణేమో అని! నెలకో వంద రూపాయలు అదనపు భారం - పోనీ... నడక ప్రారంభించి ఎక్కడైనా ఏ పుణ్యాత్ముణ్నైనా లిఫ్ట్ అడుగుతూ అంచెలంచెలుగా గమ్యం చేరితే... అదీ లాభం లేదు! స్కూటర్ మీద వెళ్లేవాళ్లు లిఫ్ట్ అడిగినవాళ్లని చూసి... 'నో' అని కూడా చెప్పకుండా పాసైపోతుంటే అడిగినవాడు ఎంత బిక్కచచ్చిపోతుంటాడో ముకుందం కళ్లారా చూస్తుంటాడు- ముకుందం అలాంటి వాళ్లకి సైకిల్ మీద అడిగి మరీ లిఫ్ట్ ఇచ్చేవాడు... ఎదురుగాలి అయినా... మెరకదారి అయినా వెనక్కాల ఎక్కించుకుని వెళ్లేవాడు-

ఇంతవరకూ ముకుందరావుని విహంగవీక్షణం చేశాం! నిజానికి ముకుందరావు కథ ఇప్పుడు మొదలవుతుంది!!

ముకుందరావు పక్కింట్లోకి ఆమధ్య పశువుల ఆసుపత్రి డాక్టరుగారు వచ్చారు! వాళ్లకీ మూడేళ్ల కొడుకు వున్నాడు. వచ్చిన రెండు వారాల్లో ఆ కుర్రాడి పుట్టినరోజు పండగ జరిగింది. పండగలాగే చేశారు. వీధిలో పిల్లలందర్నీ పిలిచి చాక్లెట్లు పంచి పెట్టారు. డాక్టరుగారు కొడుక్కి కొత్త బట్టల్తోబాటు మూడు చక్రాల బుజ్జి సైకిల్ కొనిచ్చారు! ఆరోజు నుంచి ఆ సైకిల్ మీద డాక్టర్‌గారబ్బాయి వీధంతా ఊరేగుతుంటే పిల్లలు ఆ సైకిల్ ముట్టుకుని పులకిస్తూ... తోస్తూ... కూడా వస్తూ...

వెనక్కాల ఎక్కించుకుంటే మురిసిపోతూ... కాసేపు ముందుసీటు మీద కూచుని బెల్లు వాయించాలని సరదాపడుతూ కోలాహలంగా గడిపేవారు! కానీ... ఇంటికెళ్లాక తనకీ మూడు చక్రాల సైకిలు కావాలని పేచీ మొదలెట్టేవారు. ముకుందరావు కొడుకు పుట్టినరోజు వస్తోంది! కొడుకు పెడుతున్న పేచీకీ, పడుతున్న ముచ్చటకీ తండ్రి మాట ఇచ్చేశాడు- "వచ్చేనెల 8వ తారీఖు నీ పుట్టిన్రోజుకి మూడు చక్రాల సైకిలు కొంటా"నని... ఆ వరం వినగానే... బాబిగాడికి బ్రహ్మానందం అయింది! తండ్రిని ముద్దుపెట్టుకున్నాడు... అది ముద్దు కాదు... ప్రామిస్ చేసినందుకు సాక్ష్యపు సంతకం అనుకున్నాడు ముకుందరావు.

"ఇంకెన్ని రోజులుంది నా పుట్టినరోజు" అని రోజూ అమ్మని అడుగుతూ అంకెలూ లెక్కలూ నేర్చుకుంటున్నాడు. అప్పుడూ అప్పుడూ ఆదా చేసి దాచిన డబ్బుల్తో పిల్లాడికి కొత్త బట్టలు కొంది తల్లి- పుట్టిన రోజున పంచడానికి... చాక్లెట్స్ కోసం ఓ 10 రూపాయలు దాచి పెట్టింది.

ముకుందరావు బాబిగాడు ముద్దు పెట్టుకున్నప్పణ్నుంచీ డబ్బు కోసం తిప్పలు పడుతున్నాడు. అప్పిచ్చేవాళ్లు కనిపించలేదు- కనిపించిన వాణ్ణి అడగలేదు- నాన్నకి జబ్బు చేసినప్పుడు, ఇంటిపై పెంకులు వేయించాల్సి వచ్చినప్పుడు, భార్యకి అబార్షన్ జరిగినప్పుడూ అయిదారు వందలు పైనే తెల్సినవాళ్ల దగ్గర అప్పు చేసేశాడు. బాకీ అలాగే వుంది. ఇప్పుడు తెలియనివాళ్లు అప్పు ఇస్తారా?

కానీ బాబిగాడికి సైకిల్ కొనితీరాలి! ఎలా?

రామారావుగార్ని జీతం ఎడ్వాన్స్ అడిగాడు- జీతానికే రేపూ మాపూ అనే మనిషి అడ్వాన్స్ ఇస్తాడా? తెలుసుండీ అడిగి లేదని పించుకున్నాడు.





ఆరోజు వస్తూ వస్తూ చిన్న సైకిళ్లు అమ్మే దుకాణం దగ్గర ఆగి ఖరీదు వాకబు చేశాడు- 175 రూపాయలట!

తన దగ్గర డబ్బు లెఖ్ఖ చూసుకున్నాడు- 22 రూపాయలుంది.

అంటే... ఇంకా కనీసం 150 రూపాయలు కావాలి-

చెరకు పిప్పి పట్టికెళ్లే లారీ డ్రైవర్నీ, క్లీనర్నీ అడిగాడు- వాళ్లు గొల్లున నవ్వి "మాతో పరాసికాలేంటి సామీ" అన్నారు. వాళ్ల దృష్టిలో తను సూపర్‌వైజరు- అప్పు అడక్కూడదు- తను కూడా నవ్వు నటిస్తూ 'అడుక్కోవడానికి కూడా పనికిరాను' అనుకున్నాడు.

ముకుందానికి ఆరోజు ఆరో తారీఖని గుర్తుంది.

రేపు లేదు... ఎల్లుండే బాబిగాడి పుట్టిన్రోజు-

పశువుల డాక్టర్నీ ఆయనగారి కొడుకునీ తిట్టుకున్నాడు...

ఎవరో లిఫ్ట్ అడిగారు! సైకిలాపి ఎక్కించుకున్నాడు- ఎక్కినతను బక్క పలచగా వున్నాడు- కాబట్టి సైకిల్ జోరుగానే పోతోంది.

వాణ్ణో రెండు తన్ని వాడి జేబులో డబ్బులు ఊడలాక్కుని ఉడాయిస్తే... రేపు బుజ్జి సైకిల్ కొనేయచ్చు- తనకొచ్చిన పాడు ఆలోచనకి ముకుందానికి ముచ్చెమటలు పోశాయి- తేరుకునేలోగానే అతను థేంక్స్ చెప్పి దిగిపోయాడు.

ముకుందం చెమట్ల మీద ఎదురు గాలి చల్లగా ప్రశాంతంగా తగిలింది- హాయిగా ఇంటికెళ్లిపోయాడు- పెళ్లాం, కొడుకూ ఎనిమిదో తారీఖు గుర్తు చేశారు. కొత్త సైకిల్ వస్తుందన్న ఆనందంలో ఆరాత్రి బాబిగాడు తండ్రి కాళ్లమీద బాలకృష్ణుడులా తాండవం చేశాడు.

మర్నాడు పొద్దున్న బైల్దేరుతున్న ముకుందరావు పడుకున్న కొడుకు బుగ్గ గిల్లి ముద్దుపెట్టుకుని 'రేపు అబ్బాయిగారికి కొత్త సైకిల్ కావాలి అంతేకదా!' అనుకుంటూ బైల్దేరాడు.

✦ ✦ ✦

మూడు చక్రాల బుజ్జి సైకిల్తో సాయంత్రం ముకుందరావు ఇంటి కొచ్చాడు- పిల్లాడికి బ్రహ్మానందం! రేపు తలంటోసుకుని, కొత్త బట్టలు కట్టుకుని, పూజ చేసి సైకిలెక్కాలని అమ్మ చెప్పిన మాటకి కట్టుబడి... నిశ్చలంగా నిద్దరోయాడు బాబిగాడు.

ఆరాత్రి భార్య "మీ సైకిలమ్మేసి వాడికి సైకిల్ కొన్నారా- రేపట్నుంచి మీకెంత కష్టం చెప్పండి'' అంది.

ముకుందరావుకి తన కష్టం తెల్సు... కానీ నవ్వేస్తూ "బస్సులో అయితే ఇంకో గంట లేటుగా బైల్దేరచ్చు- గంట ముందే నీ ముందు వాలిపోవచ్చు'' అన్నాడు భార్యని దగ్గరకి లాక్కుంటూ- భార్య కన్నీళ్లు- ఆనందబాష్పాలు కాదు!!

మర్నాడు బాబిగాడు తలంటోసుకుని, కొత్త బట్టలు కట్టుకుని సైకిల్కి పూజ చేసి ఆనందంగా తిరుగుతుంటే... మురిసిపోతున్న ముకుందరావు "ఒరేయ్... నీ సైకిల్ మీద నన్ను మా ఆఫీసు వరకూ దింపుతావురా'' అని అడిగాడు-

"అమ్మో... నా సైకిల్ ఎవర్నీ ఎక్కనివ్వను- దూరం... దూరం'' అని బెల్ వాయించాడు బాబిగాడు.

ఇప్పుడు తల్లీతండ్రీ కళ్లల్లో నీళ్లు తిరిగాయి. అవి ఖచ్చితంగా ఆనందబాష్పాలే!!





7

# ఐస్ ఫ్రూట్...! ఐస్ ఫ్రూట్...!!

"ఐస్ఫ్రూట్!... ఐస్ఫ్రూట్!!''

ఐస్ఫ్రూట్ రావుడి డొక్కు సైకిలు పక్కవీధిలో వున్నా హేండిల్ బిగించిన సీనా రేకు డబ్బా మూతతో అతను చేస్తున్న శబ్దం... తకథం అంటూ తాళంలా... 'ఐస్ఫ్రూట్' అనే మాట పాటలా ఉంటూ పిల్లలకి మేలుకొలుపు గీతంలా వినిపిస్తుంది. రకరకాల రాగాల్తో అరుస్తున్న అతని పిలుపు 'ఐస్కాంతం'లా ఆకర్షిస్తుంది. నోరూరించేలా పిలుస్తాడు.

"నేనొస్తున్నా పావలా రడీ చేసుకోండి పిల్లలూ'' అన్నట్లు అతని చప్పుడు పిల్లల్ని పేచీ పెట్టటానికి ప్రిపేరు చేస్తున్నట్లుంటుంది!!

రావుడు వాళ్ల వీధిలోకి వచ్చేలోగా పిల్లలు పేచీ స్టార్ట్చేసి పెద్దవాళ్లతో గెలిచి, పావలా బిళ్లల్తో నిలబడి ఉంటారు!!

'ఎర్రరంగు ఐసు, కనకాంబరం ఐసు, తెల్లరంగు ఐసు, పచ్చరంగు ఐసు, ఆకుపచ్చరంగు ఐసు, ద్రాక్ష పండు రంగు ఐసు' అంటూ పిల్లల

చొక్కాలకీ, గౌనులకీ సూటయ్యే రంగుల్ని మేచింగు ఐసుల్లా వొప్పించి అంటకట్టే చాకచక్యం రావుడిది!

వేసవి సెలవులు రెణ్నెళ్లూ ఇళ్లల్లో ఉండే పిల్లల్తో బాటు... పట్నాల్నుంచి సెలవులకి పల్లెటూరు వచ్చిన పిల్లలకీ... పెద్ద వాళ్లతో 'ఈ ఐస్‌ఫ్రూట్ వేళ' గందరగోళం తప్పదు!!

రోజూ ఐస్‌ఫ్రూట్ తింటే జలుబు చేస్తుందనీ, అసలవి మంచి బొబ్బతో(నీళ్లు) చేయరనీ, గొంతు ఇంత లావు వాచిపోతుందనీ ఆపరేషను చేసినా తగ్గదనీ... ఎన్ని రకాల బెదిరించినా ఐసు కొని తీరాల్సిందే.

పొద్దుట పాలు తాగటానికి పేచీ పెట్టి... మధ్యాహ్నం ఐసు కొనటానికి బేరం పెట్టి సాధించుకున్న గడుసుపిల్లలు, అన్నం తినటానికి మారాం చేసి, ఐసుకొని పెడతానని ఒట్టేయించుకున్న గడుగ్గాయిలూ... అమ్మ, అమ్మమ్మ ఏదైనా పని చెబితే క్యాష్ (పావలా) ఎడ్వాన్స్‌గా తీసుకునే లంచాల మారీలు, తాతగారి జేబులోంచో, బామ్మ పోపుల పెట్టెలోంచో చిల్లర పైసలు ఎత్తుకెళ్లే దొంగ కృష్ణుళ్లూ.. ఇలాటి పిల్లల్తో ప్రతీ వీధి కోలాహలంగా వుంటుంది రావుడి సైకిల్ మోత వినపడేవేళ. అది ఐస్ ఫ్రూట్ వేళ-

రావుడి రాక పిల్లలకి ఎంత సరదానో పెద్దవాళ్లకి అంత చిరాకు. మొహంమీదే రావుణ్ణి తిట్టిపోస్తూ వారానికొక్కసారి గానీ ఈ వీధిలోకి రావద్దని హెచ్చు స్వరంతో హెచ్చరిస్తారు. రావుడికి ఇదంతా మామూలే. ఇరవై ఏళ్లుగా వేసవి కాలం వస్తే ఐస్ డబ్బా, వర్షాకాలంలో మొక్కజొన్నలూ, ఇంకోప్పుడు రేగిపళ్లూ ఇలా సీజన్‌కి తగిన వ్యాపారాలు చేస్తూ తనకి ఎక్కడ బేరం దొరుకుతుందో అనుభవం మీద గ్రహించిన జీనియస్ రావుడు! తను అమ్మదల్చుకున్న వీధిలో ఐస్‌ఫ్రూట్ అమ్మే వెళ్తాడు.





ఎవరైనా పిల్లలు పక్క వీధిలోకొచ్చి, డబ్బులిచ్చి 'తెల్ల ఐస్‌ఫ్రూట్ ఇమ్మంటే' రావుడు ఇట్టే పసిగట్టేస్తాడు. ఆ డబ్బులు దొంగ డబ్బులనీ అందుకనే, నోరు రంగు అవకుండా 'తెల్ల' ఐస్‌ఫ్రూట్ అడుగుతున్నాడని!! తెల్ల ఐస్‌ఫ్రూట్లు అయిపోయాయని అబద్ధం ఆడేస్తాడు. ఇలా దొంగతనం మంచిది కాదని చెప్పీ చెప్పకుండా నీతి చెప్పేస్తాడు. ఆ పిల్లల ఇంటి ముందే ఐస్ అమ్ముతాడు. పావలా తీసుకుని చివాట్లు తింటాడు.

పేచీ పెట్టి కొనిపించుకునే గట్టి పిండాలు గెలిచేంతవరకూ... ఆ వీధిలోనే నిలబడి రేకుమూత తాళం వేస్తూ ఐస్‌ఫ్రూట్ రాగాలు వినిపిస్తూ రెచ్చగొడుతుంటాడు.

రావుడి సైకిలు కరణంగారి వీధిలోకి వచ్చింది!

కరణం గారికి ఇంటెడు సంతానం. ముగ్గురు కూతుళ్లూ, ఇద్దరు కొడుకులూ. మొత్తం డజను మంది మనవళ్లు. చిన్నా చితకా ఇద్దర్ని తీసేసినా పదిమంది ఐస్‌ఫ్రూట్ కోసం గోలెట్టే పిల్లలుంటారు!! పది పావలాలు నిఖార్సుగా వస్తాయి. పొరపాటున వాళ్లెవరైనా నిద్దర్లో ఉన్నా వాళ్లు లేచొచ్చేదాకా రాగతాళాలు కొనసాగిస్తాడు. తన బేరం అయితేగాని మరో వీధికి వెళ్లడు.

కరణంగారి పక్కిల్లు ఆయనగారి తమ్ముడిది. తమ్ములుంగారికి లింగూ లిటుకూమని ఇద్దరే పిల్లలు! ఆ ఇద్దరికీ వంశాంకురం ఒక్కడే రవి. వాడికి కాస్త కరిగిపోయిన ఐస్‌ఫ్రూట్ ఫ్రీగా ఇచ్చి కరణంగారింటికి తోలేస్తాడు-

ఇంక చూడండి... రవి కరణంగారింటికి వెళ్లి ఐస్‌ఫ్రూట్ చప్పరిస్తుంటే అప్పటికే ఆరున్నొక్కరాగంతో ఉన్న పిల్లగోల ఉచ్ఛస్థాయికి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=304**